రాజధానిలోకి మరిన్ని రోడ్ల కనెక్టివిటీ

- **జాతీయ రహదారులతో అనుసంధానం : మంత్రి నారాయణ**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధానిలోకి మరిన్ని రోడ్ల కనెక్టివిటీ పెంచాలని, ఇప్పుడున్న జాతీయ రహదారులకు అనుసంధానంగా రాజధాని ప్రాంతంలోని ఈ13, ఈ15, ఈ1, ఈ3 రోడ్లను కలిపే అంశంపై చర్యలు తీసుకోవాలని పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. దీనిపై గురువారం మంత్రి కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. సమీక్షకు సిఆర్‌డిఎ కమిషనర్ విజయరామరాజు, అడిషనల్ కమిషనర్ కార్తీక్, గుంటూరు జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మతో పాటు సంబంధిత ఇంజనీర్లు, అధికారులు హాజరయ్యారు. రాజధాని అమరావతిలోకి వివిధ ప్రాంతాల నుంచి మరింత సులభంగా, వేగంగా ప్రవేశించేలా అదనపు రోడ్లను త్వరితగతిన అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని తెలిపారు. రాజధాని ప్రాంతంలో ఒకే రహదారిపై ఆధారపడకుండా వివిధ ప్రాంతాల నుంచి అనేక మార్గాల్లో అమరావతిలోకి ప్రవేశించే అవకాశం కల్పించడమే లక్ష్యంగా రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే సీడ్ యాక్సెస్ రోడ్డు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో రాజధానికి ఇతర ప్రాంతాల నుంచి ఉన్న రహదారి కనెక్టివిటీని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. రోడ్ల నిర్మాణ పనుల ప్రస్తుత పరిస్థితి, పెండింగ్‌లో ఉన్న అనుమతులు, భూ సంబంధిత అంశాలు, రైల్వే అనుమతులు తదితర అంశాలపై మంత్రి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోడ్ల నిర్మాణానికి సంబంధించి అవసరమైన రైల్వే, ఇతర అనుమతులు దాదాపు కొలిక్కి వచ్చాయని అధికారులు మంత్రికి వివరించారు. మంగళగిరి నుంచి అమరావతిలోకి నేరుగా ప్రవేశించే ఈ15 రోడ్డు నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని అధికారులు మంత్రికి తెలిపారు. ఈ రహదారి పూర్తయితే మంగళగిరి వైపు నుంచి అమరావతికి వచ్చే వాహనాలకు మరింత మెరుగైన రాకపోకల సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. 16వ నంబర్ జాతీయ రహదారి నుంచి ఎయిమ్స్ మీదుగా అమరావతిలోకి ప్రవేశించే ఈ13 రోడ్డు కూడా రాజధాని రహదారి కనెక్టివిటీలో కీలకమవుతుందని వివరించారు. ఈ రహదారికి రాజధానిలోని ఇతర రోడ్లనూ కలిపే అంశంపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే సీడ్ యాక్సెస్ రోడ్డు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో దాని తరువాతి దశ పనులపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ3 మూడో దశలో నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ (స్టీల్ బ్రిడ్జి–మణిపాల్ హాస్పిటల్) పనులు త్వరగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే రాజధానికి ఇతర ప్రాంతాలతో మరింత మెరుగైన రవాణా కనెక్టివిటీ ఏర్పడుతుందని పేర్కొన్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డుకు సమాంతరంగా కరకట్టను వెడల్పు చేస్తూ ప్రకాశం బ్యారేజీ వరకు నిర్మిస్తున్న ఈ1 రోడ్డు పనులపైనా మంత్రి సమీక్షించారు. దీని ద్వారా విజయవాడ వైపు నుంచి అమరావతికి ప్రత్యామ్నాయ, సులభమైన రహదారి కనెక్టివిటీ అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. అన్ని రోడ్ల పనులు నిర్దేశిత సమయంలో పూర్తయ్యేలా సంబంధిత శాఖలు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు.

మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

- **అభిజిత్ దీప్కే డిమాండ్**

ముంబయి : మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి దాదా భూసే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే గురువారం డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని స్కూళ్లలో కనీస మౌలిక వసతులు కూడా సరిగ్గా లేవని విమర్శించారు. గత వారం ప్రారంభించిన ''స్కూల్ చెక్ కరో'' కార్యక్రమంలో భాగంగా ఆయన లాతూర్ జిల్లాలోని ఉజనీ గ్రామంలోని జిల్లా పరిషత్ స్కూల్‌ను సందర్శించారు. స్కూళ్లలో సరైన తరగతి గదులు, బెంచీలు, టాయిలెట్లు, స్కూళ్లకు వెళ్లేందుకు భద్రమైన రోడ్లు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మౌలిక వసతులు లేకుండా పిల్లలు ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు. స్కూళ్ల పరిస్థితి సరిగా లేని తీరుపై ప్రజాప్రతినిధులే బాధ్యత వహించాలని అన్నారు. విద్యాశాఖకు తగిన ప్రాధాన్యం ఇచ్చేలా ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. కొన్ని స్కూళ్లలో పిల్లల పరిస్థితి జంతువుల కంటే దారుణంగా ఉందని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి మంచీ చేయలేని రాజకీయ నాయకులకు ప్రజలు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. వాళ్లు ప్రజాప్రతినిధులు అయ్యాక హెలికాప్టర్లలో తిరుగుతారని ఓటు వేయాలా అని ప్రశ్నించారు. తమ పిల్లలు ఎలాంటి పరిస్థితుల్లో చదువుకుంటున్నారో ప్రజలు పరిశీలించుకోవాలని అన్నారు. ప్రజాప్రతినిధుల ఇళ్లల్లోని పెంపుడు జంతువులకు ఇంతకంటే మంచి వసతులు ఉన్నాయని అన్నారు. విద్యాశాఖపై దృష్టిపెట్టాలని తమ గ్రామానికి వచ్చే ప్రతి నేతనూ కోరాలని ప్రజలకు సూచించారు.

'చైనీస్' అని పిలవొద్దు..

- **అరుణాచల్ ప్రదేశ్ చిన్నారి ఆవేదన**

న్యూఢిల్లీ: దేశంలోని ఈశాన్య రాష్ట్రాలకు చెందిన ప్రజలు తమ బాహ్య రూపాన్ని బట్టి తరచుగా వివక్షతను ఎదుర్కొంటుంటారు. తాజాగా అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన ఓ చిన్నారి తనను చూసి 'చైనీస్' అని వ్యాఖ్యానించిన వారికి సోషల్ మీడియా వేదికగా ఇచ్చిన బదులు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. సోషల్ మీడియా ఇన్‌స్టాగ్రామ్‌లో బార్లా టింకిల్ గాంగో షేర్ చేసిన ఈ పోస్టులో, తన రూపాన్ని బట్టి కొందరు తనను చైనీస్‌గా భావించడంపై చిన్నారి స్పందించారు . భారత్ అనేక సంస్కృతులు, భాషలు, విభిన్న రూపాల సమ్మేళనమని ఆ చిన్నారి సందేశాన్నిచ్చారు .

భారత్ విభిన్న సంస్కృతుల సమ్మేళనం...

చిన్నారి తన వీడియో సందేశంలో, ''ఒక భారతీయులు ఇలాగే ఉండాలనే మీ అంచనాలకు నేను సరిపోకపోవచ్చు. కానీ భారత్ ఎప్పుడూ కూడా విభిన్న ముఖాలు, సంస్కృతులు, భాషలు, సాంప్రదాయాల సుందరమైన సమ్మేళనంగా ఉంది. నేను ఎవరో, ఎక్కడి నుండి వచ్చానో దాని గురించి గర్వపడుతున్నాను, అలాగే నేను హిందీ మాట్లాడగలనని సంతోషిస్తున్నాను'' అని పేర్కొన్నారు . కొందరు ''చైనీస్ పిల్లలు కూడా హిందీ మాట్లాడగలరు'' అనే వ్యాఖ్య తనను బాధించిందని, అయితే భవిష్యత్తులో ప్రజలు ఇతరులపై తప్పుడు అంచనాలు వేయకుండా, దాన్ని సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తారని ఆశిస్తున్నానని తెలిపారు. ''మనం మొదట మనుషులం'' అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు అందరినీ కదిలించాయి.

నెటిజన్ల నుంచి వెల్లువెత్తిన ప్రశంసలు

ఈ చిన్నారి పరిణతితో కూడిన సమాధానం నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంది. సోషల్ మీడియాలో ఆమెకు మద్దతుగా వందలాది కామెంట్లు వెల్లువెత్తాయి. 'బాధపడకుమ్మా, నువ్వు మా అందమైన చిన్నారి భారతీయురాలివి'' అని ఒకరు పేర్కొన్నారు. ''నువ్వు చైనీస్ అని పిలిచే వారి కంటే ఎక్కువ భారతీయురాలివి'' అంటూ మరికొందరు ఆమెకు అండగా నిలిచారు. ఈశాన్య రాష్ట్రాల ప్రజల పట్ల కొన్నిసార్లు వ్యక్తమయ్యే అజ్ఞానాన్ని, చిన్నారి తన అమాయకమైన మాటలతో గట్టిగా ఎండగట్టడమే కాకుండా, దేశ సమైక్యత చాటిచెప్పడం విశేషం.

గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి ఆదేశానుసారం

[illegible]

between

[illegible]

&

[illegible]

తేదీ: 21-08-2026

మర్రి వెంకట రమణ
[illegible]

లఢక్‌లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు

న్యూఢిల్లీ : కేంద్రపాలిత ప్రాంతమైన లడక్‌లో హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేసేందుకు కేంద్రం నిర్ణయించింది. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం వెల్లడించారు. జమ్మూకాశ్మీర్ హైకోర్టు కు చెందిన ధర్మాసనాన్ని లడక్‌లో ఏర్పాటు చేసేందుకు కేంద్ర కేబినెట్ నిర్ణయించిందని తెలిపారు. బెంచ్ ఏర్పాటుతో లడక్, సమీప ప్రాంతాల ప్రజలకు న్యాయం మరింత చేరువవుతుందని చెప్పారు. ప్రస్తుతం జమ్మూకాశ్మీర్, లడక్ కేంద్ర పాలిత ప్రాంతాలకు ఒకే హైకోర్టు ఉన్న విషయం తెలిసిందే. కేంద్రం 2019లో ఆర్టికల్ 370ను రద్దు చేసి జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక హోదాను తొలగించిన కేంద్రం, ఈ రాష్ట్రాన్ని రెండు రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది.

విశాఖ జూలో కొత్త నేస్తాల సందడి

ప్రజాశక్తి - ఆరిలోవ

వన్యప్రాణి సంరక్షణ పునరుత్పత్తిలో విశాఖపట్నంలోని ఇందిరా గాంధీ జూలాజికల్ పార్క్ మరో కీలక మైలురాయిని అధిగమించింది. జూ బృందం పకడ్బందీగా చేపట్టిన 'కన్జర్వేషన్ బ్రీడింగ్ (సంరక్షణ పునరుత్పత్తి) కార్యక్రమాల ద్వారా పలు జంతువులు, పక్షులు కొత్త సంతానానికి 'జన్మనిచ్చాయి. గత కొన్ని వారాల్లో బైసన్, స్టార్ తాబేలు, అడవి పక్షులు, మచ్చల జింకలు, ఎర్ర అడవి కోళ్లు, సాంబార్ జింకలు, భారతీయ నెమళ్లు, చారల హైనా పిల్లలు, భారతీయ ముళ్ల పందులు, బూడిద రంగు పెలికాన్లు తమ పిల్లలకు జన్మనిచ్చాయి. ఈ విజయం వెటర్నరీ బృందం చేసిన కఠిన శ్రమకు, జంతు సంరక్షణ బ్రీడింగ్ కార్యక్రమాల్లో నైపుణ్యానికి ఫలితం అని జూ క్యూరేటర్ జి.మంగమ్మ పేర్కొన్నారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో పెరుగుతున్న కొత్త నేస్తాలను సందర్శకులు చూడవచ్చని తెలిపారు.

రాజీవ్ గాంధీకి ఘన నివాళి

నివాళి అర్పిస్తున్న సోనియా గాంధీ

న్యూఢిల్లీ : మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా గురువారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సహా కాంగ్రెస్ నేతలు , సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు ఆయనకు అంజలి ఘటించారు. వారంతా రాజీవ్ గాంధీ స్మారక చిహ్నమైన వీరభూమిని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆధునిక భారతదేశ నిర్మాణంలో రాజీవ్ గాంధీ కృషి ఎప్పటికీ మరువలేనిదని కాంగ్రెస్ పేర్కొంది. అలాగే, దేశవ్యాప్తంగా గురువారం మాజీ ప్రధాని జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాజీవ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజీవ్ గాంధీకి ప్రధాని నరేంద్ర మోడీ కూడా నివాళులు అర్పించారు. సద్భావనా దివస్ సందర్భంగా రాజీవ్‌ను మోడీ స్మరించుకున్నారు. 'భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు' అంటూ ఎక్స్ వేదికగా మోడీ పోస్టు చేశారు.

కెనరా బ్యాంక్ Canara Bank
సత్తెనపల్లి శాఖ,
[illegible]

బంగారు నగల వేలం ప్రకటన

[illegible] 07-09-2026 [illegible] 08-09-2026, ఉ.10.00 గం.ల [illegible]

క్ర. సం.	[illegible]	[illegible]	గ్రోస్ (గ్రాం)	[illegible]
1.	[illegible]	[illegible]	24.70 గ్రా	[illegible]

తేది : 20-08-2026

కెనరా బ్యాంక్ Canara Bank
వీరుళ్లపాడు శాఖ,
[illegible]
ఆంధ్రప్రదేశ్-521170.

బంగారు నగల వేలం ప్రకటన

[illegible] 09-09-2026 [illegible] 10-09-2026, ఉ.10.00 గం.ల [illegible]

క్ర. సం.	[illegible]	[illegible]	గ్రోస్ [illegible]	[illegible]
1.	[illegible]	[illegible]	5 గ్రాములు	రూ.47,500/-

తేది : 20-08-2026

SMFG Grihashakti
ఎస్‌ఎమ్‌ఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
[illegible]

[illegible]

[illegible] Rs. 34,40,000/- [illegible] Rs. 3,44,000/- [illegible]

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
[illegible]

డిమాండ్ నోటీసు

[illegible]

[illegible]	[illegible]	[illegible]
1) [illegible]	06/07/2026	06/08/2026 & Rs. 5,52,511.00/-
[illegible]	06/07/2026	06/08/2026 & Rs. 8,13,104.00/-
[illegible]	06/07/2026	06/08/2026 & Rs. 6,53,316.00/-
[illegible]	06/07/2026	06/08/2026 & Rs. 10,10,303.00/-
[illegible]	06/07/2026	06/08/2026 & Rs. 8,25,815.00/-
[illegible]	06/07/2026	06/08/2026 & Rs. 5,61,642.00/-
[illegible]	06/07/2026	06/08/2026 & Rs. 6,59,430.00/-
[illegible]	06/07/2026	06/08/2026 & Rs. 9,67,202.00/-
[illegible] AP/VWD/IBPT/A000000240	06/07/2026	06/08/2026 & Rs. 35,15,000.00/-

[illegible]

GRIHUM
గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
[illegible]
ఇ-వేలం - విక్రయ నోటీసు
[illegible]

[illegible]

[illegible]